VISION BHARATH REPORTER
విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 05-06-2024 సంపుటి : 06 సంచిక : 289 పేజీలు : 8 వెల : రూ 3-00

# ప్రధాని మోదీకి బీసీసీఐ ప్రత్యేక బహుమతి




న్యూడిల్లీ, జూలై 4 ,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని టీమ్ ఇండియా క్రికెటర్లు ఇవాళ కలిసిన విషయం తెలిసిందే. టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం స్వదేశానికి చేరుకున్న రోహిత్ సేన.. ఉదయం 11 గంటలకు ప్రధాని నివాసంలో మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోదీకి బీసీసీఐ ప్రత్యేక బహుమతి అందించింది. 'నమో' నెంబర్ 1 పేరున్న ప్రత్యేక టీమ్ ఇండియా జెర్సీని అందజేసింది. భారత ఆటగాళ్ల సమక్షంలో బీసీసీఐ సెక్రటరీ జైషా అధ్యక్షుడు రోజర్ బిన్నీ ఈ జెర్సీని మోదీకి ప్రెజెంట్ చేశారు.ప్రధాని మోదీతో భేటీ అనంతరం టీమ్ఇండియా జట్టు ముంబైకి బయల్దేరి వెళ్లింది. సాయంత్రం విజయోత్సవ ర్యాలీలో పాల్గొననుంది. ముంబైలోని ప్రఖ్యాత నారీమన్ పాయింట్ నుంచి వాంఖడే స్టేడియం దాకా (సుమారు రెండు కిలోమీ టర్లు) ఓపెన్ బస్‌లో ప్రపంచకప్ వీరులు విక్టరీ పరేడ్‌లో పాల్గొం టారు. ఇదే విషయమై బీసీసీఐ కార్యదర్శి జై షా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ప్రపంచకప్ గెలిచిన టీమ్ఇండియాను గౌరవించుకు నేందుకు విజయో త్సవ ర్యాలీలో భారీగా పాల్గొనం డి' అని ట్వీట్ చేశాడు.'ఈ ఆనంద క్షణాలను మేము మీ అందరితో పంచుకో వాల నుకుంటున్నాం. మెరైన్ డ్రైవ్ నుంచి మొదలుకా బోయే విక్టరీ పరేడ్‌లోకలుద్దాం' అంటూ రోహిత్ శర్మ ట్వీట్‌చేశాడు. ర్యాలీ ముగిశాక బీసీసీఐ ఆధ్వ ర్యంలో వాంఖడేలో ఆటగాళ్లకు, కోచింగ్ సిబ్బందికి చిరు సత్కారం ఏర్పాటు చేసింది. బీసీసీఐ ప్రకటిం చిన రూ. 125 కోట్ల ప్రైజ్‌మనీనీ ఇక్కడే అందజేసే అవకాశమున్నట్టు సమాచారం.

# బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్.. తేలనున్న సునాక్ భవితవ్యం



బ్రిటన్ లో సార్వత్రిక ఎన్నికల సమరం మొదలైంది. ఈరోజు (జూలై 4న) ప్రధాని పదవి కోసం ఓటింగ్ జరుగుతోంది. దేశవ్యాప్తంగా మొత్తం 650 ఎంపీ స్థానాలకు ఎన్నికలు జరగుతున్నాయి. ఏ పార్టీ అయినా మెజారిటీ సాధించాలంటే 326 సీట్లు అవసరం ఉంటుంది. ఈ ఎన్నికల్లో రిషి సునాక్ నేతృత్వంలోని అధికార కన్జర్వేటివ్ పార్టీ , కెయిర్ స్టార్మర్ ) ఆధ్వర్యంలోని లేబర్ పార్టీ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. మొత్తం 46.5 మిలియన్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొని తదుపరి ప్రధానిని ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 40 వేల పోలింగ్ బూత్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. బ్రిటన్‌లోని స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఓటింగ్ కొనసాగనుంది.గత 14 ఏళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ఆ దేశ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. అయితే, ప్రధానిగా సునాక్ తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని హోదాలో తొలిసారి ఎన్నికల బరిలో దిగుతున్న సునాక్‌కు ఈ ఎన్నికలు సవాల్‌గా మారాయి. ఈ ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీ (కి ఓటమి ఖాయమంటూ అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి.

# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక విభాగం

యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు
వందరోజుల ప్రణాళికతో ముందుకు
తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు
లోతుగా చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ
నిర్మూలనకు కఠినంగా వ్యవహరిస్తామన్న హోంమంత్రి అనిత



అమరావతి,జూలై4 (ఆంధ్రరేఖ. ప్రతినిధి): గంజాయి కట్టడికి కఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఠిన చర్యలకు దిగుతోంది. గంజాయి నివారణపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ గురువారం సమావేశమై చర్చించింది.. బోర్డర్లల్లో చెక్ పోస్టులను పటిష్టం చేయాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. గంజాయి సాగుని అరికట్టేలా చర్యలు చేపట్టాలని మంత్రులు అన్నారు. గంజాయి సాగు చేసే పేదలు, గిరిజనులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది కేబినెట్ సబ్ కమిటీ.. ఇగంజాయి సాగు చేయాలని గిరిజనులను కొందరు ప్రోత్సహిస్తున్నారని మంత్రి అనిత మండిపడ్డారు.. పేద గిరిజనులు కాఫీ సాగు వైపు కాకుండా.. గంజాయి సాగు వైపు మళ్లించేలా కొందరు ప్రలోభాలకు గురి చేస్తున్నారని.. గత ప్రభుత్వం సెబ్ ఏర్పాటు చేసినా గంజాయితో పాటు ఇసుక, ఎర్ర చందనం అక్రమ రవాణ బాధ్యతలు కూడా సెబ్ కే కేటాయించారని ఆరోపించారు.అయితే, గంజాయి నివారణకు కఠిన చర్యలు తీసుకుంటాం అని ప్రకటించారు మంత్రి అనిత.. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం అన్నారు. ఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తామని.. గంజాయి కట్టడికి.. ఫిర్యాదులు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయికి బాధితులకు డి-ఎడిక్షన్ సెంటర్లపై ఫోకస్ పెడతాం. సరైన ఉపాధి, విద్యా సౌకర్యం లేకపోవడం వల్ల గిరిజన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతం గిరిజనులే గంజాయి క్యారియర్లుగా ఉన్నారు. జైళ్లల్లో 15 ఏళ్ల నుంచి గంజాయి రవాణా చేసిన గిరిజన యువకులు ఉన్నారు. గంజాయిని ప్రోత్సహిస్తోన్న కింగ్ పిన్ల మీద ఫోకస్ పెడతాం అని హెచ్చరించారు. 100 రోజుల్లో గంజాయిని వీలైనంత వరకు కట్టడి చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తాం. గంజాయిని అరికట్టేలా పొరుగు రాష్ట్రాల సీఎంలతో మాట్లాడేందుకు కార్యాచరణ సిద్ధమవుతాం అన్నారు. కరోనా ఉన్న రెండేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం గంజాయి కట్టడిని పూర్తిగా వదిలేసిందని విమర్శించారు..

రాష్ట్రానికి ఆర్థిక సాయం చేసి

# ఆదుకోండి..

ఎపికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచండి
రాష్ట్ర పునర్నిర్మాణానికి తోడ్పాటు అందించండి
విబజన సమస్యలపైనా దృష్టి సారించండి
ప్రధాని మోడీ, కేంద్రమంత్రులకు సిఎం చంద్రబాబు వినతి
బిజబిజీగా ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు






న్యూఢిల్లీ,జూలై4 కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని సిఎం చంద్రబాబు ప్రధాని మోడీని, మంత్రులను కోరారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేశారు. దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈనెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా, రాష్ట్ర పునర్‌నిర్మాణానికి అవసరమైన సహకారంపై చర్చించారు. గత ప్రభుత్వం విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. ప్రధానితో సమావేశానికి ముందు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన సీఎం.. ఆ తర్వాత మరికొందరు మంత్రులను కలిసి వినతులు సమర్పించారు. కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురు ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సుమారు అరగంట పాటు సమావేశం జరిగింది. ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది. పోలవరం,అమరావతి నిర్మాణానికి కేంద్ర నుంచి ఆర్థిక సాయాన్ని అందించాలని బాబు కోరినట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయనకు వివరించారు. విభజన హామీల అమలుతో పాటు పోలవరం నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ప్రాజెక్టుల మంజూరుపై చర్చించారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, పారిశ్రామిక రంగాలకు రాయితీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. దాదాపు అరగంట పాటు సాగిన సమావేశంలో చంద్రబాబు డిమాండ్లపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అంతకు ముందు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయిన చంద్రబాబు.. వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అయ్యారు. సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో భేటీ అవుతారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబు శుక్రవారం ఉదయం 9 గంటలకు నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉదయం 10:45 గంటలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, మధ్యాహ్నం 12:30 గంటలకు కేంద్ర మంత్రి అథవాలేతో భేటీ అవుతారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు జపాన్ రాయబారితో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకుంటారు.

# ప్రభుత్వ రికార్డుల దగ్ధంపై పవన్ ఫైర్

## బాధ్యులపై చర్యలకు ఆదేశం



అమరావతి జూలై 4( : విజయవాడలోని కృష్ణా కరకట్టపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన రికార్డులను దహనం చేసిన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దస్త్రాల దహనం వెనుక ఎవరెవరు ఉన్నారనే విషయంపై అధికారులను ఆయన ఆరా తీశారు. దగ్ధమైన ఫైల్స్, రికార్డుల వివరాలను తక్షణమే అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ రికార్డుల దహనానికి బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పీసీబీ కార్యాలయాల్లో ఫైల్స్, రిపోర్టులు ఏ మేరకు భద్రంగా ఉన్నాయి? భద్రపరిచేందుకు అనుసరిస్తున్న విధానాలు ఏంటో వెల్లడించాలని సూచించారు. ఇక, కరకట్టపై దస్త్రాలను తగులబెట్టిన అంశంపై పూర్తిస్థాయి విచారణకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దస్త్రాలతో పాటు కంప్యూటర్ హార్డ్ డిస్కులు, గుర్తింపు కార్డులు కూడా ఉండటాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.విజయవాడలో ప్రభుత్వ రికార్డులను దగ్ధం చేసేందుకు యత్నించిన ఇద్దర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకర్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ ఛైర్మన్ సమీర్ శర్మ కారు డ్రైవర్ నాగరాజుగా పోలీసులు గుర్తించారు.మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన రికార్డులను గుట్టుచప్పుడు కాకుండా ధ్వంసం చేసేందుకు డ్రైవర్ నాగరాజు ప్రయత్నించారు. రామారావు అనే యువకుడితో కలిసి కారులో యనమలకుదురు కట్ట వద్దకు వచ్చిన నాగరాజు.. బస్తాల్లో తీసుకొచ్చిన రికార్డులను తగులబెట్టాడు. ఇది గమనించిన స్థానికులు అనుమానంతో వారిని నిలదీశారు. దీంతో భయపడిపోయిన నాగరాజు, రామారావు అక్కడి నుంచి కారులో పరారయ్యారు. ఈ ఘటనలో మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన పలు పత్రాలు, హార్డ్ డిస్కులు, లెటర్ హెడ్స్, క్యాసెట్స్ దగ్ధమయ్యాయి.స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పెనమలూరు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పీసీబీ మాజీ ఛైర్మన్ సమీర్ శర్మ ఆదేశాల మేరకే తాను పత్రాలు తగులబెట్టినట్లు నాగరాజు వెల్లడించినట్లు తెలుస్తోంది. కాగా, ఈ ఫైల్స్‌ను ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఎందుకు తగులబెట్టారు? అనే దానిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఎన్నికల్లో ప్రజలే గెలిచారు

## వారి కోసమే ఈ ఎన్నికలు జరిగాయి: వంగవీటి రాధా

విజయవాడ,జూలై4 : ఏపీలో ఎన్నికల ఫలితాలపై వంగవీటి రాధాకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు పదవుల కోసం జరగలేదని.. ప్రజల కోసం జరిగాయని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలే గెలిచారని పేర్కొన్నారు. తన తండ్రి వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా విజయవాడ బందర్ రోడ్డులో ఆయన విగ్రహానికి వంగవీటి రాధా నివాళులు అర్పించారు. అనంతరం వంగవీటి రాధా మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వాలు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలను పట్టించుకోకపోతే నాయకులకు ఎలా బుద్ధి చెబుతారో ఈ ఎన్నికల్లో చూశామని వ్యాఖ్యానించారు. అందరం కష్టపడి పనిచేసేది, చేసింది ప్రజల క్షేమం కోసమే అని తెలిపారు. ఈ ఎన్నికలు బేరసారాల కోసమో, పదవుల కోసమే జరిగినవి కావని తెలిపారు.

# సంపాదకీయం

గురువారం 05-06-2024

## సత్సంగ్ పై అన్నీ అనుమానాలే

యూపీ లో జరిగిన ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం అనేక కుటుంబాలలో పెను విషాదం నింపింది. హథ్రస్ జిల్లాలో జరిగిన సత్సంత్ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగింది. రతిభాన్ పుర్ లో శివారాధన కార్యకమం సమయంలో ఒక్కసారిగా జరిగిన తొక్కిసలాటలో దాదాపు 126 మంది మృతి చెందారు. ఇది మట్టి రాసిన మరణశాసనం. మట్టి కోసం ఎగబడి.. ఆ మట్టిలోనే కలిసిపోయారు. ఇది నమ్మకమా.. మూఢనమ్మకం అనే రేంజ్ దాటి.. పిచ్చి.. పైత్యం వరకు వచ్చింది. లేకపోతే.. ఓ బాబా పాదధూళి కోసం ఎగబడటం ఏంటి? అక్కడ తొక్కిసలాట జరిగి 120 మందికిపైగా మృతి చెందడం ఏంటి? ఇంతకీ యూపీలో అసలేం జరిగింది? జనాలు ఇంతలా వెర్రెక్కిపోవడానికి కారణమేంటి?తరతరాలుగా వస్తన్న ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు అంటే ఓకే. కానీ వీటికి అమాయకత్వం.. నిరక్షరాస్యత.. అతి నమ్మకం తోడైతే.. హాథ్రస్ లాంటి పరిస్థితులే ఎదురవుతాయి. లేకపోతే ఆయన పాదధూళి.. ఆయన కారు వెళ్లిన దారిలో మట్టి కోసం జనాలు ఎగబడటం ఏంటి ? అప్పుడు జరిగిన తొక్కిసలాటలో 120 మందికిపైగా మృతి చెందడం ఏంటి ? నిజానికి ఇది ప్రమాదవశాత్తు జరిగిన దారుణం కాదు.. హత్యలు. ఇన్ని ప్రాణాలు తీసిన హంతకులు.. ఈవెంట్‌ను సరిగా నిర్వహించని ఆర్గనైజర్స్.. ఫేమ్ తప్పు.. ప్రజల ప్రాణాల గురించి ఆలోచించని భోలే బాబా.. ఇన్ని లక్షల మంది తరలివచ్చినా కనీసం అటువైపు చూడని ప్రభుత్వ వ్యవస్థలు. వీరందరిదీ తప్పే. వీరి నిర్లక్ష్యమే ఇప్పుడింత మంది ప్రాణాలు పోయేందుకు కారణమైంది.బోలేబాబా భక్తుల్లో సమాజ్‌వాద్ పార్టీ నేత అన్వర్ సింగ్ జాతవ్ కూడా ఒకరు.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భోలే బాబా ఆధ్వర్యంలో జరిగింది. మొదటినుంచి అసలు ఆయన బాబాయేనా? కాషాయ వస్త్రాలు ధరించకుండా కేవలం తెల్లటి వస్త్రాలు మాత్రమే ధరించే ఈ బాబా అసలు పేరు నారాయణ్ శకర్ హరి. యూపీలోని ఎటా జిల్లాలోని బహదూర్ నగరి గ్రామం. హరి భార్య మానవ్ మంగళ్ మిలాన్ సద్భావన సమగం పేరిట ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గతంలో తాను ఉత్తరప్రదేశ్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో పని చేసినట్లు చెప్పుకున్నారు. భోలే బాబాగా ప్రసిద్ధి గాంచిన ఈ హరి.. కాషాయం దుస్తులు ధరించడు. కేవలం తెలుపు రంగులో ఉండే దుస్తులు మాత్రమే ధరిస్తాడు. సంపాదించిన డబ్బునంతా తన భక్తుల కోసమే ఖర్చు పెడుతున్నట్లు చెప్పాడు. ఇక ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో పని చేసినప్పుడు కూడా తాను ఆధ్యాత్మికంలో మునిగి తేలేవాడినని తన భక్తులకు వివరిస్తుంటాడు. తనలో నింపుకున్న ఆధ్యాత్మికతను అందరికీ పంచాలనే ఉద్దేశంతో 1990లో ఇంటిలిజెన్స్ బ్యూరో ఉద్యోగానికి రాజీనామా చేశారు. అప్పటినుంచి పూర్తిగా ఆధ్యాత్మిక జీవితానికి అలవాటు పడ్డారు.గతంలోనూ ఈ భోలే బాబా పలు ఈవెంట్లు నిర్వహించి కటకటాలపాలయ్యాడు. 2022 మే నెలలో కోవిడ్ పీక్ స్టేజీలో ఉన్నప్పుడు కూడా ఇదే మాదిరిగా ఓ ఆరాధన కార్యక్రమం నిర్వహించాడు. కరోనా నిబంధనలు కూడా ఉల్లంఘించాడనే కారణంగా భోలేబాబాపై కేసులు నమోదు అయ్యాయి. పోలీసులు కేవలం 50 మందికే అనుమతి ఇస్తే ఆయన 50 వేల మందికి అనుమతించాడు. ఇక ఈ భోలే బాబు తన సొంత కార్యక్రమాలకు సంబంధించిన ఈవెంట్లు , తన ప్రసంగాలను ప్రచారం చేసుకోవడానికి సొంతంగా ఓ యూట్యూబ్ ఛానల్ కూడా ఉంది. ఈ ఛానల్ కు దాదాపు 30 వేల మందికి పైగా ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. .బోలే బాబాకు సంబంధించి మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. అతను ఇప్పటి వరకు భక్తుల నుంచి ఎలాంటి విరాళాలు, దక్షిణలు, కానుకలను తీసుకోలేదు. కానీ, ఉత్తరాదిలో అనేక ఆశ్రమాలను ఎలా స్థాపించాడు అనే విషయం ఎవరికీ బోధపడకుంది. ఉత్తరప్రదేశ్‌లోనే వేరువేరు ప్రాంతాల్లో సొంత స్థలాల్లో ఆశ్రమాలను ఏర్పాటు చేశాడు. ఎల్లప్పుడూ తెల్లటి వస్త్రాలలోనే భక్తులకు కనిపించేవాడు. పైజామా కుర్తా, ప్యాంట్ -షర్ట్, సూట్‌లలో ఎక్కువగా కనిపిస్తాడు. ఇంతటి ఫాలోయింగ్ ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోగానీ, ఇంటర్నెట్‌లో గానీ ఇతని గురించి ఎక్కడా ప్రస్తావన లేకపోవడం మరో విచిత్రం. క్షేత్రస్థాయిలో మాత్రం ఆయనకు లక్షలాది భక్తులున్నారు. అతను నిర్వహించే కార్యక్రమాల్లో వందలమంది వలంటీర్లు ఉంటారు. వీరు భక్తులకు ఉచితంగా నీళ్లు, ఆహారం పంచడం నుంచి రద్దీని నియంత్రించేంత వరకు అన్నీ వారే చూసుకుంటూ ఉంటారు. ఈయనకు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, ఢిల్లీలో భక్తులు ఉన్నారు. భోలే బాబా ఆశీర్వాదం కోసం ఈ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తుంటారు.జులై 2వ తేదీన చోటు చేసుకున్న తాజా ఘటనతో భోలే బాబాపై మరోసారి ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులను ఆదేశించారు.2006లో వీఆర్ఎస్ తీసుకుని భోలేబాబాగా అవతారం ఎత్తిన ఈయన . తనకు ఎవరూ గురువులు లేరని, భగవంతుడే తనకు జ్ఞానాన్ని అనుగ్రహించాడని చెప్పుకుంటాడు భోలే బాబా. మొదట్లో తన సొంత గ్రామంలోనే ఒక గుడిసెలో ఉంటూ ఆధ్యాత్మిక ఉపదేశాలు చేసిన భోలేబాబా.. ఇతర ప్రాంతాల్లో కూడా తన ఆశ్రమాలను ఏర్పాటు చేశాడు. ఇతడికి ఉత్తరప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా లక్షల సంఖ్యలో భక్తులు ఉన్నారు. తన భక్తులకు బోధనలు ఇచ్చేందుకు ప్రతి ఏటా సత్సంగ్ పేరుతో భారీ ఆధ్యాత్మిక అనుచరులు భక్తులకు జలాన్ని పంపిణీ చేస్తారు. ఈ పవిత్ర జలం తీసుకుంటే రోగాలు దూరమవుతాయని భక్తుల విశ్వాసం. అందుకే ఈ సంత్సంగ్‌కు లక్షల సంఖ్యలో జనం తరలి వస్తుంటారు. కరోనా సమయంలో కూడా నిబంధనలు పాటించకుండా.. ఈ కార్యక్రమం నిర్వహించాడు భోలే బాబా.ప్రస్తుతం ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో గత రెండేళ్లుగా భారీగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు..బాబా అనుచరులు.

# నీట్ పరీక్షను రద్దు చేయాలని దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం..

- ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలి...
- నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలి.
- ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం..




ఎమ్మిగనూరు జూలై 4 విభారె న్యూస్...నీట్ పరీక్షను రద్దు చేయాలని గురువారం రోజు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ఎమ్మిగనూరు పట్టణంలో విజయవంతం అవడం జరిగింది.అనంతరం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ వెళ్లి వైఎస్ఆర్ సర్కిల్ ధర్నా ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర పి.డి. ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్,ఏఐఎస్ఎ తాలూకా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నిట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుండి 30 లక్షల రూపాయలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెప్తా ఉన్న కేంద్ర ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా చేస్తున్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మాణ ప్రవేశపెట్టారు కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిట్ పరీక్ష పైన ఏమాత్రం కూడా మాట్లాడడం లేదు తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్ష రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం పైన పోరాటం చేయాలని తెలిపారు. నీట్ పరీక్షను నిర్వహించిన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద మధ్య బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్న ఆ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేస్తూ నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు రంగస్వామి, రామకృష్ణ,హుస్సేన్, రాజు, వీర ప్రతాప్, ఇమ్రాన్,అబ్దుల్ ఖాదర్, సమీర్,దస్తగిరి,శంకర్, రామ్,రవి, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలి..

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే. బాబురావు..



కర్నూలు జిల్లా ప్రతినిధి జూలై 4 విభారె న్యూస్. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బాబురావు మాట్లాడుతూ పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలను వక్రీకరించడం సబబు కాదని రాహుల్ గాంధీ అన్ని కులాలను, మతాలను గౌరవిస్తారని బిజెపి నాయకులు మత విద్వేషాలు సృష్టించడం సబబు కాదని పార్లమెంట్లో రాహుల్ గాంధీ మాటలను మోడీ వక్రీకరించి బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులను రెచ్చగొట్టి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం ఎంతవరకు సమంజసమని మీరు మీ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని బాబురావు హెచ్చరించారు. కుల మతాల మధ్య చిచ్చు పెట్టే పద్ధతులు మానేయాలని ఎక్కడ ఉనికి కోల్పోతామోనని మోడీ, అమిత్ షాలు నాటకాలు ఆడుతున్నారని ఆలాంటి నాటకాలు విరమించుకోవాలని దేశ ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడం మంచి పద్ధతి కాదని కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగించిందని కుల మతాలను రెచ్చగొట్టే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి లేదని హితవు పలికారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు దహనం చేస్తున్నారని వాటిని నిరసిస్తూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టడం జరిగినదని తెలియజేశారు.రాహుల్ దిష్టిబొమ్మను దహనం చేసిన బీజేపీ ఆర్ఎస్ఎస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నామని బాబురావు డిమాండ్ చేశారు. అనంతరం మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ ప్రజల మన్ననలు పొందాడని అలాంటి రాహుల్ గాంధీ పైన మోడీ అమిత్ షా లు కక్షగట్టి ఇల్లును ఖాళీ చేయించారని పార్లమెంట్లో రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక రాహుల్ గాంధీ మాటలను మోడీ అమిత్ షాలు వక్రీకరించి బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులను రెచ్చగొడుతున్నారని అలాంటి పద్ధతులు మానుకోవాలని హితవు పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు పార్లమెంట్లో రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ప్రధాని నరేంద్ర మోడీ తడబడుచున్నారని రాహుల్ గాంధీ పార్లమెంటులో ప్రధాని చేసిన అన్యాయాలను తప్పుబట్టి నీరు తాపిస్తున్నాడని.ప్రధాని మోదీ దేశంలోని నూట నలభై కోట్ల ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత మోడీపై ఉందని కానీ సమాధానం చెప్పలేక రాహుల్ గాంధీ పైన ఆయన మాటలను వక్రీకరించి అబాండాలు వేసి బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులను రెచ్చగొడుతున్నారని ఇప్పటికైనా ఇలాంటి నీతిమాలిన చర్యలను మానుకోవాలని హితవు పలికారు.ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలతో పార్టీ కార్యాలయం ముందు బిజెపి ఆర్ఎస్ఎస్ మోదీ అమిత్ షా లు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం మాదిగ, డిసిసి అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, సిటీ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్, బొగ్గుల పరమేష్, సాంబశివుడు,దూద్ పీర, రంగస్వామి ఐఎన్టియుసి నాయకులు జేమ్స్, ప్రతాప్ మహిళా కాంగ్రెస్ ఆర్ మద్దమ్మ నాగమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లకు మరమ్మతులు

## మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 04-: పట్టణంలో రెండు అన్న క్యాంటీన్లను తిరిగి విని యోగంలోకి తీసుకు వచ్చేందుకు అవసరమైన మరమ్మతులు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ రెండు అన్న క్యాంటీన్ల మరమ్మతులకు 21 లక్షల నిధులు విడుదల చేసారనితెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ కు 9 లక్షలు. పభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్నక్యాంటీన్‌కు 12లక్షలు కేటాయించారని అన్నారు. మరమ్మ తులు చేపట్టేందుకు తొందరలో టెండర్లు పిలిస్తామన్నారు. మరమ్మతుల పనులు పూర్తి చేసి త్వరలో పునరుద్ధరిస్తామ న్నారు.పేదల ఆకలి తీర్చేందుకు తిరిగి వీటిని ప్రారంభిస్తామని చెప్పారు .

# ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కోట్ల...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 4 గురువారం డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి డోన్ ఏరియా ఆసుపత్రి మరియు మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలను సమీక్షించి రోగులు మరియు పిల్లలతో మాట్లాడి మంచి చెడ్డలను తెలుసుకోని ఎవరికి ఎటువంటి సమస్యలు ఇబ్బందులు కలగకూడదని అధికారులకు తెలియజేశారు అనంతరం పాతపేటలోని మూసివేసిన ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్, డి ఈ, వైస్ చైర్మన్ కోట్రికె హరికిషన్, టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మహానందీశ్వరుని సేవలో ఎమ్మెల్యే బుడ్డా





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 04-మహానంది పుణ్యక్షేత్రంలో గురువారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈఓ శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు బుడ్డారెడ్డి యశస్విని, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, ఆలయ ఏఈఓ లు, ఓ వెంకటేశ్వర్లు, మధు, మహానంది మండల టిడిపి నాయకులు, ఉల్లి మధు, నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, జనార్దన్ రెడ్డి, గాజులపల్లి మహేశ్వర్ రెడ్డి, రవి స్వామి, సర్పంచ్ అస్లాం భాష, టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## టెస్లా కంపెనీ కోసం అడుగులు..

గుంటూరు, జూలై 4,ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడిదారులను రప్పించేందుకు ప్లాన్ చేస్తోంది చంద్రబాబు సర్కార్. దీనిపై పరిశ్రమల శాఖ అధికారులు ఓ డేటా రెడీ చేశారు. ఇందులోభాగంగా పలు కంపెనీలకు లేఖలు రాస్తున్నారు. ఈ క్రమంలో టెస్లా కంపెనీపై కన్నేసింది ఏపీ ప్రభుత్వం. ఈ వ్యవహారంపై చర్చించేందుకు మంత్రి నారా లోకేష్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రంగంలోకి దించినట్టు సమాచారం. హైదరాబాద్ మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో పెట్టాలని భావిస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. కియో ద్వారా ఏపీకి కొంత గుర్తింపు వచ్చినప్పటికీ, ఆ తరహా కంపెనీ మరొకటి వస్తే బాగుంటుందని ఆలోచన చేస్తున్నారు. భారీ పరిశ్రమ వస్తే అభివృద్ధి చెందడమేకాదు, ఎగుమతులను హబ్‌గా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ వాహనాల-ఈవీ తయారీ కంపెనీలకు లేఖలు రాస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అనువైన వాతావరణాన్ని వివరిస్తున్నారు.కొత్తగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్న సంస్థల వివరాలను ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సేకరించింది. సుమారు 75 సంస్థల వివరాలను సిద్ధం చేసినట్టు అంతర్గత సమాచారం. ఆయా సంస్థల యాజమాన్యాలతో ఏపీ ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. అమెరికా, యూరప్‌తోపాటు అరబ్ దేశాల నుంచి భారీ పెట్టుబడులు వస్తాయని భావిస్తోంది.ఎలక్ట్రిక్ వాహనాల-ఈవీ తయారీలో టెస్లా కార్ల కంపెనీ ఒకటి. ఇండియాలో ఆ కంపెనీ పెట్టేందుకు దృష్టి సారిస్తున్నట్లు సీఈఓ ఎలన్‌మస్క్ వెల్లడించారు. ఈ ఏడాది చివరలో ఇండియా వచ్చి ప్రధాని నరేంద్రమోదీని కలుస్తానని తెలిపారు. ఆ కంపెనీ కోసం చాలా రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణతోపాటు ఏపీ కూడా రేసులో ఉంది. 2017లో దావోస్‌కు వెళ్లినప్పుడు టెస్లా కంపెనీ సీఈఓ ఎలన్ మస్క్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పాత పరిచయాలతో ఆ కంపెనీని రప్పించేందుకు పావులు కదుపుతున్నారట. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌ను రంగంలోకి దించినట్టు తెలుస్తోంది. అంతా అనుకున్నట్లు జరిగితే ఆయన త్వరలో అమెరికా వెళ్లి ఎలన్‌మస్క్‌తో సమావేశమయ్యే అవకాశముందని తెలుస్తోంది. ఈ ఏడాది చివరలో మస్క్ ఇండియాకు వచ్చేలోపు కంపెనీని ఏపీకి రప్పించేందుకు ఆలోచన చేస్తున్నారు.

## దుర్గమ్మ సన్నిధిలో నెల రోజుల సందడి



విజయవాడ, జూలై 4,విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఆషాడమాసోత్సవాలు ఏటా వైభవంగా నిర్వహిస్తుంటారు. ఆషాడమాసంలో ఆడపిల్లలు పుట్టింటికి చేరుకుంటారు...అలాగే దుర్గమ్మను కూడా తమ ఇంటి ఆడపడుచుగా భావించి చీరె,సారె, పూజ సామగ్రి సమర్పించనున్నారు భక్తులు. కేవలం ఆంధ్రప్రదేశ్ నుంచి మాత్రమే కాదు తెలంగాణ నుంచి కూడా భారీగా భక్తులు తరలివచ్చి అమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు. ఇలా అమ్మవారికి సారె పెట్టేందుకు వచ్చే భక్త బృందాలకు ఘనంగా స్వాగతం పలికి..ప్రత్యేక క్యూలైన్లలో దర్శనానికి ఏర్పాట్లు చేశారు ఆలయ అధికారులు. గర్భగుడిలో ఉన్న దుర్గమ్మను దర్శించుకుని ఆ తర్వాత మహా మండపంలో ఉన్న ఉత్సవ మూర్తికి సారె సమర్పించిన తర్వాత..తమతో పాటూ వచ్చిన మిగిలిన భక్తులకు కూడా పసుపు కుంకుమ ఇచ్చిపుచ్చుకుంటారు. ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు, భవానీ దీక్షలు, శ్రావణమాసంలో నిర్వహించే ఉత్సవాల తర్వాత స్థానం ఆషాడమాసోత్సవాలదే. ఈ ఏడాది జూలై 6 న ప్రారంభమయ్యే ఆషాడమాసం ఆగష్టు 4 న ముగుస్తుంది. ఈ నెల రోజులు కొండపై పండుగ వాతావరణమే..భక్త బృందాల సారె సమర్పణల, వారాహి నవరాత్రులు, శాకంబరీ ఉత్సవాలతో సహ దుర్గమ్మకి కూడా బోనాలు సమర్పిస్తారు. ఈ మేరకు ఆలయ మహా మండపం ఆరో అంతస్తులో అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రతిష్టిస్తారు...సారె సమర్పించేందుకు భారీగా భక్తులు తరలివస్తారన్న అంచనా మేరకు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవో కేవీఎస్ రామారావు అధికారులతో పలు మార్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆషాఢ మాసోత్సవాలు, వారాహి నవరాత్రులు, శాకంబరీ ఉత్సవాలతో పాటూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తుల రద్దీ మరింత పెరగనుంది. ఈ మేరకు కీలక ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమిస్తున్నామని..భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు ఈవో కేవీఎస్ రామారావు. ఆషాడమాసంలోనే శాకంబరి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ మేరకు కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో అమ్మవారిని విశేషంగా అలంకరిస్తారు. దేశమంతా పచ్చగా ఉండాలని, పాడి పంటలతో కళకళలాడాలని అమ్మను ప్రార్థిస్తూ శాకంబరి ఉత్సవాలు నిర్వహిస్తారు. శాకంబరి అమ్మవారి గురించి దేవీభాగవతంతో పాటూ మార్కండేయ పురాణంలోనూ ఉంది. 2016 లో కృష్ణానది పుష్కరాలు జరిగిన ఏడాది నగరానికి చెందిన భక్తుల బృందం అమ్మవారికి సారె సమర్పించారు.

# గత వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చిన సేవా ట్రస్ట్ సభ్యులకు సన్మానం..

### కర్నూలు ప్రాంతీయ అధికారి టి శ్రీనివాసులుచే దాతలకు సన్మానం...

కర్నూలు జిల్లా ప్రతినిధి జూలై 4 విభారె న్యూస్..ప్రయాణీకుల సౌకర్యార్థం, గత వేసవిలో శ్రీయుతులు గుబ్బ వెంకటరమణ, ఎం ఎల్ ఎన్ మూర్తి, అనంత అనిల్ ఎంతో మంది దాతల సహాయ సహకారాలతో కర్నూల్ ఆర్టీసీ బస్టాండ్ నందు 11 నెంబర్ ప్లాట్ఫారం నందు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. దాతల సహాయ, సహకారాలతో వెంకటన్నమాచార్య సేవా ట్రస్ట్ ద్వారా సుమారు రూ.2.00 లక్షల రూపాయలు ఖర్చు చేసి, 116 రోజుల పాటు నిర్విరామంగా జల ప్రసాదం మరియు మజ్జిగ పంపిణీ చేశారు. వెంకటన్నమాచార్య సేవా ట్రస్ట్ కర్నూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి వెంకటన్నమాచార్య సేవా ట్రస్ట్ టీం ఆధ్వర్యంలో సాగిన ఈ జలయజ్ఞం ముగింపు సందర్భంగా, కర్నూలు ప్రాంతీయ అధికారి శ్రీ టి.శ్రీనివాసులు దాతలను సన్మానించారు. ఈ సందర్భంగా



ప్రయాణికులకు వారు అందించిన సేవలను ప్రాంతీయ అధికారి కొనియాడారు.ఈ సందర్భంగా వెంకటన్నమాచార్య సేవా ట్రస్ట్ వారు కూడా, బస్టాండులో మంచి నీటి సౌకర్యం అందించుటకు సహకరించిన ప్రాంతీయ అధికారికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో కర్నూలు-1 డిపో మేనేజరు శ్రీమతి సుధారాణి,కర్నూలు-2 డిపో మేనేజరు సర్దార్ హుస్సేన్ పాల్గొన్నారు

# మహానంది దేవస్థానం ఛైర్మన్ రేసులో మార్కెట్ ప్రసాద్


### దాతలకు ఛైర్మన్ పదవి ఇస్తే దేవస్థానం ఎంతో అభివృద్ధి చెందుతుంది విశ్లేషకుల భావన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 04- . మహానంది దేవస్థానం చైర్మన్ రేసులో నిత్యం మహానందీశ్వర దేవస్థానం కు కూరగాయలు వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ ఉన్నట్లు తెలుస్తోంది. మార్కెట్ ప్రసాద్ బీసీ వర్గానికి చెందిన వారు. మహానంది దేవస్థానం చైర్మన్ . దాదాపు కొన్ని సంవత్సరాలుగా 99 శాతం ఓసి వర్గానికి చెందిన వ్యక్తులే చైర్మన్ పదవులు పొందారు . మాజీ మున్సిపల్ చైర్మన్ పాణ్యం రామయ్య, కంచర్ల సురేష్ రెడ్డి, భరద్వాజ శర్మ, నాగ భూపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పాణ్యం ప్రసాదరావు, రామకృష్ణారెడ్డి ,పాల మహేశ్వర్ రెడ్డి తదితర ఓసి వర్గానికి చెందిన వారే చైర్మన్లు గా వ్యవహరించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో మహానంది దేవస్థానం చైర్మన్ గిరి బీసీలకు కేటాయించాలని పలువురు కోరుతున్నారు . టిడిపి పార్టీ ప్రారంభం నుండి నేటి వరకు ఎన్నో కష్టనష్టాలు వోర్చి ఎన్ని ఇబ్బందులు కలగజేసిన పార్టీ మారలేదు. అధిష్టానం దృష్టిలో కూడా ఈ విషయం ఉన్నట్లు తెలుస్తుంది. దీంతోపాటు నిరంతరం మహానంది క్షేత్రంలో జరిగే నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి నిరంతరం ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఉచితంగా కూరగాయలు మరియు క్షేత్రంలో జరిగే వివిధ పూజా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాల్లో దాతగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ కూరగాయల వ్యాపారి మార్కెట్ ప్రసాద్ పేరు మహానంది దేవస్థానం చైర్మన్ లిస్టు లో ఉన్నట్లు తెలుస్తుంది. ఒక్కసారైనా బీసీలకు మహానంది దేవస్థానం చైర్మన్ పదవి ఇవ్వాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు . ఆలయ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తులకే చైర్మన్ పదవి కట్టబెడితే ఫలితం ఉంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా స్థానిక నియోజకవర్గ ప్రజా ప్రతినిధి ఎవరికి ప్రాధాన్యం ఇస్తారు అనేది వారి నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది.

# దుర్గమ్మ సన్నిధిలో నెల రోజుల సందడి

విజయవాడ, జూలై 4,విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఆషాడమాసోత్సవాలు ఏటా వైభవంగా నిర్వహిస్తుంటారు. ఆషాడమాసంలో ఆడపిల్లలు పుట్టింటికి చేరుకుంటారు...అలాగే దుర్గమ్మను కూడా తమ ఇంటి ఆడపడుచుగా భావించి చీరె,సారె, పూజ సామగ్రి సమర్పించనున్నారు భక్తులు. కేవలం ఆంధ్రప్రదేశ్ నుంచి మాత్రమే కాదు తెలంగాణ నుంచి కూడా భారీగా భక్తులు తరలివచ్చి అమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు. ఇలా అమ్మవారికి సారె పెట్టేందుకు వచ్చే భక్త బృందాలకు ఘనంగా స్వాగతం పలికి..ప్రత్యేక క్యూలైన్లలో దర్శనానికి ఏర్పాట్లు చేశారు ఆలయ అధికారులు. గర్భగుడిలో ఉన్న దుర్గమ్మను దర్శించుకుని ఆ తర్వాత మహా మండపంలో ఉన్న ఉత్సవ మూర్తికి సారె సమర్పించిన తర్వాత..తమతో పాటూ వచ్చిన మిగిలిన భక్తులకు కూడా పసుపు కుంకుమ ఇచ్చిపుచ్చుకుంటారు. ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు, భవానీ దీక్షలు, శ్రావణమాసంలో నిర్వహించే ఉత్సవాల తర్వాత స్థానం ఆషాడమాసోత్సవాలదే. ఈ ఏడాది జూలై 6 న ప్రారంభమయ్యే ఆషాడమాసం ఆగష్టు 4 న ముగుస్తుంది. ఈ నెల రోజులు కొండపై పండుగ వాతావరణమే..భక్త బృందాల సారె సమర్పణల, వారాహి నవరాత్రులు, శాకంబరీ ఉత్సవాలతో సహ దుర్గమ్మకి కూడా బోనాలు సమర్పిస్తారు. ఈ మేరకు ఆలయ మహా మండపం ఆరో అంతస్తులో అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రతిష్టిస్తారు...సారె సమర్పించేందుకు భారీగా భక్తులు తరలివస్తారన్న అంచనా మేరకు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవో కేవీఎస్ రామారావు అధికారులతో పలు మార్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆషాఢ మాసోత్సవాలు, వారాహి నవరాత్రులు, శాకంబరీ ఉత్సవాలతో పాటూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తుల రద్దీ మరింత పెరగనుంది. ఈ మేరకు కీలక ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమిస్తున్నామని..భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు ఈవో కేవీఎస్ రామారావు. ఆషాడమాసంలోనే శాకంబరి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ మేరకు కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో అమ్మవారిని విశేషంగా అలంకరిస్తారు. దేశమంతా పచ్చగా ఉండాలని, పాడి పంటలతో కళకళలాడాలని అమ్మను ప్రార్థిస్తూ శాకంబరి ఉత్సవాలు నిర్వహిస్తారు.



శాకంబరి అమ్మవారి గురించి దేవీభాగవతంతో పాటూ మార్కండేయ పురాణంలోనూ ఉంది. 2016 లో కృష్ణానది పుష్కరాలు జరిగిన ఏడాది నగరానికి చెందిన భక్తుల బృందం అమ్మవారికి సారె సమర్పించారు. అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి కైవల్యాకృతి సేవా సమితి పేరుతో....మేళతాళాలతో తరలి వెళ్లి... పట్టుచీర, పూలు, పండ్లు, వివిధ రకాల స్వీట్లు, పసుపు, కుంకుమ సమర్పించారు. 2017లోనూ ఈ సేవా సమితి అమ్మవారికి సారెను సమర్పించాలని నిర్ణయించి ఆలయ ఈవోని సంప్రదించారు. అప్పటి నుంచి దుర్గమ్మకు సారె సమర్పించే కార్యక్రమాన్ని దేవస్థానం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం ప్రారంభించారు. అదే రోజు నగరంలో ఉన్న అమ్మవారి ఆలయాల్లోనూ స్థానిక భక్తులు సారె సమర్పిస్తున్నారు.

# టెస్లా కంపెనీ కోసం అడుగులు..

గుంటూరు, జూలై 4,ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడిదారులను రప్పించేందుకు ప్లాన్ చేస్తోంది చంద్రబాబు సర్కార్. దీనిపై పరిశ్రమల శాఖ అధికారులు ఓ డేటా రెడీ చేశారు. ఇందులోభాగంగా పలు కంపెనీలకు లేఖలు రాస్తున్నారు. ఈ క్రమంలో టెస్లా కంపెనీపై కన్నేసింది ఏపీ ప్రభుత్వం. ఈ వ్యవహారంపై చర్చించేందుకు మంత్రి నారా లోకేష్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రంగంలోకి దించినట్టు సమాచారం. హైదరాబాద్ మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో పెట్టాలని భావిస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. కియో ద్వారా ఏపీకి కొంత గుర్తింపు వచ్చినప్పటికీ, ఆ తరహా కంపెనీ మరొకటి వస్తే బాగుంటుందని ఆలోచన చేస్తున్నారు. భారీ పరిశ్రమ వస్తే అభివృద్ధి చెందడమేకాదు, ఎగుమతులను హబ్‌గా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ వాహనాల-ఈవీ తయారీ కంపెనీలకు లేఖలు రాస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అనువైన వాతావరణాన్ని వివరిస్తున్నారు.కొత్తగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్న సంస్థల వివరాలను ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సేకరించింది. సుమారు 75 సంస్థల వివరాలను సిద్ధం చేసినట్టు అంతర్గత సమాచారం. ఆయా సంస్థల యాజమాన్యాలతో ఏపీ ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. అమెరికా, యూరప్‌తోపాటు అరబ్ దేశాల నుంచి భారీ పెట్టుబడులు వస్తాయని భావిస్తోంది.ఎలక్ట్రిక్ వాహనాల-ఈవీ తయారీలో టెస్లా కార్ల కంపెనీ ఒకటి. ఇండియాలో ఆ కంపెనీ పెట్టేందుకు దృష్టి సారిస్తున్నట్లు సీఈఓ ఎలన్‌మస్క్ వెల్లడించారు. ఈ ఏడాది చివరలో ఇండియా వచ్చి ప్రధాని నరేంద్రమోదీని కలుస్తానని తెలిపారు. ఆ కంపెనీ కోసం చాలా రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణతోపాటు ఏపీ కూడా రేసులో ఉంది. 2017లో దావోస్‌కు వెళ్లినప్పుడు టెస్లా కంపెనీ సీఈఓ ఎలన్ మస్క్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పాత పరిచయాలతో ఆ కంపెనీని రప్పించేందుకు పావులు కదుపుతున్నారట. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌ను రంగంలోకి దించినట్టు తెలుస్తోంది. అంతా అనుకున్నట్లు జరిగితే ఆయన త్వరలో అమెరికా వెళ్లి ఎలన్‌మస్క్‌తో సమావేశమయ్యే అవకాశముందని తెలుస్తోంది. ఈ ఏడాది చివరలో మస్క్ ఇండియాకు వచ్చేలోపు కంపెనీని ఏపీకి రప్పించేందుకు ఆలోచన చేస్తున్నారు.

## శుక్రవారం అమావాస్య సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు...

కర్నూలు జిల్లా ప్రతినిధి జూలై 4 విభారె న్యూస్..05.07.2024 శుక్రవారం అమావాస్య సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 9 గంలకు నవగ్రహ, లక్ష్మి గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం నిర్వహించబడును. ఈ చండీహోమం చేసుకోవటం వలన సమస్త శత్రు, రుణ, రోగ, బాధలు తొలగి సకల కార్య జయం కలుగుతుంది. అమ్మవారి అనుగ్రహం వలన ఆయురారోగ్య ఐశ్వర్యములు సిద్ధించి చండీ పరదేవత అనుగ్రహం కలుగుతుంది. హోమంప్రధానంగా:-4000/-సంకల్పం :-116/- సంప్రదించవలసిన నెం :- డి.లక్ష్మినరసింహ శర్మ :- 8008774086 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్: 8896123777.

## ఎమ్మెల్యే బీవీని మర్యాదపూర్వకంగా కలసిన మైనార్టీ నాయకులు..



ఎమ్మిగనూరు జూలై 4 విభారె న్యూస్..ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే స్వగృహంనందుఎమ్మిగనూరు పట్టణ గవర్నమెంట్ ఖాజీ అతావుల్లా ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు ఆసిఫ్, అబ్దుల్ హాఫీజ్, సైద్, ఫకీర్ సాబ్, హుస్సేన్ పీరా, మైనార్టీ పాల్గొని ఎమ్మిగనూరు శాసన సభ్యులుగా ఘనవిజయం సాధించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డిని శాలువా,పూలమాలలతోసన్మానించిశుభాకాంక్షలుతెలిపారు.వారు మాట్లాడుతూ ముస్లింలఅభ్యున్నతికి కృషి చేయాలనీ ఎమ్మెల్యేకు విజప్తి చేశారు.

## ఘనంగా విప్లవ జ్యోతి అల్లూరి జయంతి...






విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 4 డోన్ పట్టణం లోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన మహనీయులు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, బాబు మాట్లాడుతూ యావత్ భారత దేశం గర్వించదగిన వ్యక్తిగా, ధైర్యసాహసాలు ప్రదర్శించిన మహనీయుడుగా, తుపాకీ గుండుకు ఎదురొడ్డి నిలిచి, గుండెల్లో తూటాలు పేల్చిన కూడా వందేమాతరం అంటూ నేలకొరిగిన అపార ధైర్యశాలి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకట రమణ, వెంకట లక్ష్మి, రాధ, శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, విజయకుమార్, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మి ప్రభావతి, ప్రసాద్ రావు, మునిరాజు, తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి సీతారామరాజుకు నివాళులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 04-మున్సిపల్ ఆఫీసు యందు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈలు జయబారత్ రెడ్డి మదు కుమార్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు .



# కర్నూలు కలెక్టర్ అవరణలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం



విభారే న్యూస్. జూలై 4. కర్నూల్ ప్రతినిధి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి దగ్గుబాటి పురంజేశ్వరి ఆదేశాల భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశిక్రిష్ణ పిలుపు మేరకు కర్నూలు పార్లమెంటు జిల్లా భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు కేశవరామ్ చౌదరి మాట్లాడుతూ కర్నూలు కలెక్టర్ ఆఫీస్ అవరణ లో పార్లమెంటు సమావేశాల్లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ హిందువుల పట్ల చేసిన అణుచేత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ క్షమాపణ చెప్పాలని లేని పక్షాన ఎక్కడి కక్కడ హిందూ సమాజం నిన్ను అడ్డుకుంటుందని అన్నారు అంతరం రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేయడమైనది ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సందడిసుధాకర్ వేల్పులగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు శ్రీరాములుయాదవ్ యువమోర్చ రాష్ట్ర నాయకులు కటికప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శరత్ జిల్లా కార్యదర్శి అఖిల్ యస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాసులు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాలతి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు

### జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



విభారెన్యూస్నంద్యాలమాప్రతినిధిజూలై04 - స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలకులతో విరోచిత పోరాటం చేసి అసువులు బాసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలనుఘనంగానిర్వహించారు.ఈసందర్భంగా అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ. పద్మజ పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం.. ఎస్ ఎఫ్ ఐ





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 4 కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నీట్ నెట్ పేర్లతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యారంగాన్ని కాపాడాలని, నీట్ నెట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జె.అశోక్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి డిమాండ్ చేశారు గురువారం దేశవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ నిర్వహించి అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ లోని గాంధీ సర్కిల్ నందు మానవహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జే.అశోక్,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి మాట్లాడుతూబీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్నదని అందులో భాగంగానే కేంద్రం రాష్ట్రం యొక్క విద్యా హక్కులను కాలరాస్తూ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్ టి ఏ లాంటి సంస్థలను రద్దు చేయాలి. నీట్ పరీక్షను రాసి నష్టపోయిన విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని నీట్ పరీక్ష రద్దుపై నైతికంగా కేంద్ర కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులపై కేసులు సరైనది కాదని పాఠశాలలు మూసివేతలను ఆపాలని పీ హెచ్ డి అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న పరీక్షల్లో నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని అలాగే తిరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫెలోషిప్ల పెంచాలని,విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని అన్నారు నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలిలీకులకు కారణమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలిరాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారుపట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన బందుకు సంపూర్ణ మద్దతు తెలియజేసి బంద్ విజయవంతానికి సహకరించిన ప్రైవేటు పాఠశాల,కళాశాల యాజమాన్యానికి,ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎస్ఎఫ్ఐ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మహబూబ్ బాషా,ఎస్ఎఫ్ఐ నాయకులు మహేంద్ర ,రాము, సురేష్, సోమనాథ్ రెడ్డి, శివ కాంత్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు హాబీబ్ భాష, డివైఎఫ్ఐ నాయకులు మదన గోపాల్, పవన్, రాజశేఖర్ లతోపాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు

## నోటీసులకు సైతం లెక్కచేయని భాష్యం యాజమాన్యం.. ఎన్ ఎస్ యు ఐ



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 4 ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పూర్తి అనుమతులు లేకుండా నడుపుతున్నటువంటి భాష్యం ప్రైవేటు స్కూల్ పై చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ చౌడేశ్వరి దేవి కి వినతి పత్రం అందజేయడం జరిగింది డోన్ మండల విద్యాధికారి ఇచ్చిన నోటీసులకు సైతం లెక్కచేయ కుండా తమకు నచ్చిన విధంగా విద్యాసంస్థలను నడపడం మండల మరియు జిల్లా విద్యాధికారుల వైఫల్యమే అని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్, షాహిద్, మధు ల్లు తెలియజేశారు ..అనంతరం వారు మాట్లాడుతూ డోన్ లోని నిర్మాణ దశ పూర్తికాని భాష్యం ప్రైవేటు స్కూల్ ప్రభుత్వ పూర్తి అనుమతులను అధికారాలు ఇవ్వకముందే పాఠశాలను ప్రారంభించినందున 26-06-2024 నా భాష్యం ప్రైవేటు పాఠశాలను వాటిలో అమ్ముతున్నటువంటి పుస్తకాలను ఎంఈఓ ఆధ్వర్యంలో సీజ్ చేసి వారికి నోటీసులు జారీ చేసి నోటీసులు అందిన మూడు రోజుల్లో వెంటనే సంజాయిషీ ఇవ్వాలనినోటీసులనుజారీచేసిన,ఇచ్చిననోటీసులకు సైతం లెక్కచేయ కుండా ఎటువంటి సంజయ్ కూడా ఇవ్వకుండా ఇప్పటివరకు ఎటువంటి పర్మిషన్లు లేకపోయినా స్కూల్ను యధావిధిగా నడుపుతూ విద్యార్థులను మరియువారితల్లిదండ్రులను మోసం చేస్తూ స్కూల్ కు సంబంధించి చిల్డ్రన్ ఇన్ ఆఫ్ విద్యార్థుల సమాచారాన్ని కూడా నమోదు చేయటానికి వీలు లేనటువంటి భాష్యం స్కూల్ యజమాన్యం అధికారులను వారి గుప్పిట్లో పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులతో వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్న పై అధికారులు ఏ మాత్రం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని, పై అధికారుల ఒత్తిళ్ల వల్లే కిందిస్థాయి అధికారులు ఇటువంటి కార్పొరేట్ స్కూళ్లను ఏమి చేయలేకపోతున్నారని ప్రజలు, విద్యార్థి తల్లిదండ్రులు అనుకుంటున్నారని వారన్నారు.అయితే ఇప్పటికైనా ఎంఈఓ పై అధికారుల ఒత్తిళ్లకు లోనవ్వకుండా పిల్లల జీవితాల దృశ్య వారి తల్లిదండ్రుల దృశ్య బాధ్యత తీసుకుని భాష్యం ప్రైవేటు యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు..

## కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వండి

### జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 04 - జిల్లాలో సీసీఆర్సీ కార్డులు మంజూరు చేసిన 22,740 మంది కౌలు రైతులకు పెద్దఎత్తున రుణాలు అందించి ఆదుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి బ్యాంకర్లను సూచించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బ్యాంకర్ల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యుబిఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సురేందర్ గౌడ్, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ రాజేష్ కె మహాన, నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేయడంతో పాటు జిల్లాలోని 22,748 మంది కౌలు రైతులకు మరింత చేయూతనందించి పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను సూచించారు. అలాగే ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలు ఇచ్చిన రైతులకు కూడా రుణాలు అందజేసి ఆదుకోవాలన్నారు. అదే విధంగా పాడిపరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని కావున ఈరంగంలో కూడా తగిన రుణాలు అందించాలని కోరారు.

# 28 రోజులకు మల్లన్న హుండీ రాబడి దాదాపు 4 కోట్లు..



శ్రీశైలం జూలై 4 విభారె న్యూస్..గురువారం రోజు (04.07.2024)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రు.3, 98, 34,583/- నగదు రాబడి గా లభించింది.కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో (06.06.2024 నుండి 03.07.2024 వరకు) సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 148 గ్రాముల బంగారం, 6 కేజీల 260 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 835 యుఎస్ఏ డాలర్లు, 30 - యూరోలు,2 - ఓమన్ రియాల్స్, 2 కత్తార్ రియాల్స్, 105 కెనడా డాలర్లు, 2 - సింగపూర్ డాలర్లు, 35 - ఆస్ట్రేలియా డాలర్లు, 55 - యూ.ఏ.ఈ దిర్హమ్స్. 20 - సౌదీఅరేబియా రియాల్స్, 106 - మలేషియా రింగిట్స్, 80 - థాయిలాండ్ బాట్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి రవణమ్మ, పలువురు శాఖాధిపతులు,ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది,శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190